# కాలాన్ని నిత్యత్వంలోనికి సర్దుట

## (Fitting Time into Eternity)

### ఉపోద్ఘాతం

పౌలు తాను కొరింథీ సంఘానికి చేసియున్నట్లుగానే ఈ పత్రికలను అతడు ఎందుకు వ్రాసాడో మనం అభ్యసించిన గత నాలుగు పాఠాల నుండి మనకు ఒక స్పష్టమైన అవగాహన తప్పకుండా ఉండాలి. పరిస్థితిని అతడు చూసే దృష్టిని ఆధారం చేసుకొని మన ఊహ సమస్యను బయలు పరచాలి. ప్రభువు సంఘంలో విభజన సమస్యను పరిష్కరించడానికి ఒక అపొస్తలుని దైవిక సూచనలు వినునట్లు మనల్ని మనం సిద్ధపరచుకున్నాం. పౌలు యొక్క దైవిక **కాలము/నిత్యత్వము** అనే ప్రపంచ దృక్పథమునకు సంబంధించిన సారాంశమే ఈ క్రిందనున్న చార్ట్. అతడు దీనిని పరిశుద్ధాత్మ ద్వారా దేవుని యొద్ద నుండి పొందాడు (1 కొరింథీ. 2:12).

| కాలానికి ముందు నిత్యత్వము | నిత్యత్వము మరియు కాలము | కాలము ముగింపు నొద్ద నిత్యత్వము |
|---|---|---|
| "దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము; ఈ జ్ఞానము మరుగై యుండెను. **జగదుత్పత్తికి ముందుగానే** దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను" (1 కొరింథీ. 2:7).<br><br>దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు (1 కొరింథీ. 2:9)<br><br>"ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించు చున్నాడు" (1 కొరింథీ. 2:10).<br><br>"మనుష్య జ్ఞానము నేర్పుమాటలతో గాక ఆత్మ సంబంధమైనసంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పుమాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" (1 కొరింథీ. 2:13).<br><br>"-కావున మీరు వారి మధ్య నుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. -మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తి గల ప్రభువు చెప్పుచున్నాడు" (2 కొరింథీ. 6:16-18).<br><br>దేవుని మహిమ కొరకు మన ప్రతి ఒక్కరిలో ఆయన ఉంచిన స్వాభావిక అవసరతను తీర్చడానికి మహిమ కోసం దేవుడు ముందుగా సిద్ధపరచిన మర్మమైయున్న జ్ఞానమును గూర్చిన కొన్ని లేఖనాలు.<br><br>రోమా 8:28-30.<br><br>ఎఫెసీ. 1:3-6. | ఇశ్రాయేలీయుల పితరులు: "అందరును మోషేను బట్టి మేఘములోను సముద్రములోను బాప్తిస్మము పొందిరి; అందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి; అందరు ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబండించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే" (1 కొరింథీ. 10:2-4).<br><br>"ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, **యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై** వ్రాయబడెను" (1 కొరింథీ. 10:11).<br><br>**(క్రీస్తు వచ్చెను).**<br><br>అపొ. కార్య. 2:1-4. ఈ సందర్భము అంత్య దినముల మొదటి రోజున జరిగింది. అపొ. కార్య. 2:17; 11:15 చూడండి.<br><br>**క్రైస్తవులు: క్రీస్తునందు పరిశుద్ధపరచబడినవారు.**<br><br>"మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1 కొరింథీ. 12:13).<br><br>"క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో స్థిరపరచబడినందున ఆయనయందు మీరు ప్రతి విషయములోను, అనగా సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైరి; గనుక ఏ కృపావరమునందును లోపము లేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురు చూచుచున్నారు. మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతము వరకు ఆయన మిమ్మును స్థిరపరచును" (1 కొరింథీ. 1:5-8).<br><br>"ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను" (2 కొరింథీ. 5:21).<br><br>"-అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను" (2 కొరింథీ. 4:5-6). | "అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; **అప్పుడు అంతము వచ్చును.** ఎందుకనగా తన శత్రువుల నందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్య పరిపాలన చేయు చుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము. దేవుడు సమస్తమును క్రీస్తు పాదముల క్రింద లోపరచి యుంచెను. సమస్తమును లోపపరచబడి యున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడి యున్నదను సంగతి విశదమే. మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును" (1 కొరింథీ. 15:24-28).<br><br>"మరియు మనము మంటి నుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోకసంబంధి పోలికయు ధరింతుము. సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించు కొనదు. ఇదిగో మీకు ఒక మర్మము తెలుపు చున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము" (1 కొరింథీ. 15:49-52).<br><br>"ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మన మందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీ. 5:10). |

కాలము మరియు నిత్యత్వపు సందర్భంలో సంఘాన్ని “మనుష్య జ్ఞానం” అనే స్థాయి నుండి “దేవుని జ్ఞానం” అనే స్థాయికి తీసుకువెళ్లడానికి పౌలు తన ప్రేరేపితమైన సూచనలను పొందుపర్చాడు. ఆత్మీయ ఎదుగుదల అభివృద్ధి అనేది “ప్రకృతి సంబంధులైన మనుష్యులు”గా ఉన్నవారు ఆత్మసంబంధమైన క్రైస్తవులుగా మారడము ఆ తరువాత మహిమ నుండి మహిమకు ఎదగటము (1 కొరింథీ. 3:1-3; 2 కొరింథీ. 3:18).

## పాఠం

అకయ సంఘాలలోని విభజన త్వరగా “వెనుకకు త్రిప్ప” బడాల్సిన అవసరత ఉంది; అయిననూ, పౌలు వ్యక్తిగతంగా రాకుండా అతడ్ని ఆపే ఇతర “ద్వారాలు తెరవబడ్డాయి.” ఇది అప్పటికే ఒత్తిడిగల సంబంధానికి చేర్చబడింది మరియు ఏ సందేహం లేదు ఇది సాతాను కుయుక్తులకు ఒక అవకాశాన్ని ఇచ్చింది (2 కొరింథీ. 2:11, 12). ఈ సమస్యను పరిష్కరించడానికి మొదట పౌలు మరియు సంఘసభ్యుల మధ్య ఒక ప్రేమ పూర్వకమైన సంబంధము పునరుద్ధరింపబడవలసి వచ్చెను (2 కొరింథీ. 6:11-13). ఇందువలననే ఈ పత్రికలు ఎంతో భావోద్రేకము గల పత్రికలైయున్నాయి; అయిననూ, ఈ ఉద్రేకంలో మనం పట్టబడటానికి ఇష్టపడకపోతే “నీతి పరిచారకుల వేషాన్ని” ధరించుకొన్న “వారికి కారణము దొరకకుండ కొట్టివేయుటకు” (2 కొరింథీ. 11:11-15) పౌలు ఉపయోగించిన కొన్ని ఉపాయాలను మనం అపార్థం చేసుకోవచ్చు.

పౌలు యేసుతో పాటు కొరింథీ సంఘాన్ని సహ-నిర్మాణం చేసినప్పుడు ఒకటిన్నర సంవత్సర కాలంలో అతడు కొరింథీయులకు బోధించిన అదే “ప్రపంచ దృక్పథము”తో మనం “కాలము మరియు నిత్యత్వాన్ని” దృష్టించాల్సిన అవసరం ఉంది. చార్ట్‌లోని మొదటి వరుస, కాలానికి ముందున్న “దేవుని రహస్య మనస్సు” లోనికి ఎలా చొరబడిందో దయచేసి గమనించండి. దేవుడు “మన మహిమ కొరకు నియమించెను;” అంటే, ప్రతి మానవునిలో ఆయన పొందుపర్చిన (embedded) మహిమ కొరకైన స్వాభావిక అవసరతను తీర్చడానికి ఆయన ముందుగానే ప్రణాళిక వేసాడు. ఇప్పుడు మనం ఆయనకు “కుమారులుగాను కుమార్తెలుగాను” ఉండగలము. మనం ఆయనకు పిల్లలుగా ఆయన నిత్యరాజ్యంలో జీవమును స్వతంత్రించుకోగలము. బైబిలులో ఉన్న ప్రతి పుస్తకాన్ని మనం చదివేటప్పుడు చార్ట్‌లో ఉన్న మొదటి వరుసను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. మానవుల కొరకైన దేవుని కార్యక్రమము నందు పరిపక్వతగల ఆత్మీయ క్రైస్తవులు విశ్వాసాన్ని కలిగియుంటారు. మనం దేవుడ్ని ప్రేమించడానికి ఇదొక కారణం. దేవుడ్ని ప్రేమించే పరిపక్వతగల క్రైస్తవుల కోసమే దేవుని ప్రణాళిక ఉన్నదని దయచేసి గమనించండి (1 కొరింథీ. 2:6, 9). ఈ చార్టులో ఉన్న మూడు వరుసలను మనం అర్థం చేసుకోకపోతే మనం పౌలు పత్రికలను అర్థం చేసుకోవడంలో సమస్యను ఎదుర్కొంటాము.

“అడిగే ప్రార్థన” (asking prayer) లో ముందుగా అవసరమైన వాటిల్లో ఒకటి ఏమిటంటే-మనమేమి అడగాలని ప్రణాళిక వేసుకున్నామో దానికి సంబంధించి మనమెక్కడ నిలబడ్డామో అది మనకు తెలుసని దేవునికి చెప్పడమే. యేసు సిలువ వేయబడటానికి ముందు రాత్రి ఆయన “అడిగే ప్రార్థన”లో, ఈ సామీప్యాన్ని ఉపయోగించాడు. “తండ్రీ, నా గడియ వచ్చియున్నది” (యోహాను 17:3). ఆయన తన జీవితంలో వివిధ సందర్భాలయందు తన సమయమింకను **రాలేదని** ప్రజలతో చెప్పెను (యోహాను 2:4; 7:6). సమయమొచ్చినప్పుడు ఆయన సిద్ధంగా ఉండెను (యోహాను 12:23). మనం మన జీవితాలలో ఎక్కడున్నామో అని నిరంతరం పరిశీలించాల్సిన అవసరమున్నది. ఇది పౌలు పత్రికలో బలమైన సంగతి.

దయచేసి చార్ట్‌లో రెండవ వరుసను మరొకసారి చూడండి. **మనం అంత్య దినాలలో ఉన్నాము.** అంత్యదినాలలోని మొదటి రోజు రెండువేల సంవత్సరాల క్రితం జరిగింది. ఇప్పుడు మనకు రేపటిని గూర్చి వాగ్దానం చేయబడలేదు. అందుకే పౌలు చేసినట్లుగా అతడు 1 కొరింథీ. 7:29-31లో ఇలా వ్రాస్తాడు, “ఏలయనగా ఈ లోకపు నటన గతించుచున్నది.” పౌలు జీవించియున్న కాలములో చివరి దినము యొక్క చివరి గడియ అతనికి తెలియదు. పరలోకమందున్న తండ్రికి తప్ప ఎవరికీ తెలియదని యేసు చెప్పెను (మత్తయి 24:36-41). మానవుల కొరకైన దేవుని ప్రణాళిక జరిగే “క్రీస్తునందు” అను చోట మనం ఉన్నామని క్రైస్తవులకు తెలుసు (1 కొరింథీ. 8:4-6; 2 కొరింథీ. 1:21, 22). ఇది లోక రాజ్యములో జరగడం లేదు (1 కొరింథీ. 11:32). కొరింథీ క్రైస్తవులలో కొంత మంది ఈ ఆత్మీయ స్థాయిలో ఆలోచించుట లేదు.

మన వ్యక్తిగత “స్వభావము” (self) యొక్క స్వాభావిక అవసరతలన్నిటి నెరవేర్పు, చార్టులోని మూడవ వరుసలో ఉన్న అంత్యకాలపు దృశ్యంలో సంతృప్తిని కనుగొంటుంది. మనకు మహిమ కావాలి, దేవుని యొద్దకు యేసు తిరిగి చేర్చు రాజ్యంలోని పిల్లలవలె మనం దానిని కనుగొంటాము. మనకు భద్రత కావాలి, మన పునరుత్థానము మరియు మన క్రొత్త శరీరమే ఈ అవసరతకు జవాబు. ప్రజలందరికీ ఈ అవసరతలున్నాయి. అవి తీర్చబడాలని వారు చూస్తున్నారు. లోకము జవాబు కాదు ఎందుకంటే “గతించి పోయే” దానియందు భద్రత లేదా మహిమ అనేవి ఉండవు. ఈ రెండు అవసరతల కొరకైన సంతృప్తిని ప్రజలందరూ నిరాశవలన కలిగే సాహసంతో (desperately) వెదుకుతున్నారు. ఎందుకంటే దేవుడు మనల్ని ఇలాగే సృష్టించాడు.

కొరింథీ క్రైస్తవులు “ఆత్మ సంబంధమైన ఆలోచనా పరులు” కాదు. మనం పౌలు యొక్క ఇతర పత్రికలలో కనుగొనని పలు అంత్యకాలపు వివరాలను అతడు ఈ పత్రికలలో చేర్చాడు. ఇది తప్పకుండా మరోలోక విషయాలను గూర్చిన వారి ఆలోచనను హెచ్చించియుండాలి. అలాగే ఇది సంఘంలో ఉన్న ప్రస్తుత విభజనను పరిష్కరిస్తూయుండి ఉండాలి. వారు ఈ లోకజ్ఞానముపై అతిగా దృష్టి సారించారు (focused). “కాలము మరియు నిత్యత్వము” అనే మన ప్రపంచ దృక్పథాన్ని హెచ్చించడం కోసం మరికొన్ని లేఖనాలను దయచేసి గమనించండి:

1 కొరింథీ. 4:5. "కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చు వరకు, దేనిని గూర్చియు తీర్పు తీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలుపరచునప్పుడు, ప్రతి వానికిని తగిన మెప్పు దేవుని వలన కలుగును."

1 కొరింథీ. 6:2, 3. "పరిశుద్ధులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగరా? మీవలన లోకమునకు తీర్పు జరుగవలసియుండగా, మిక్కిలి అల్పమైన సంగతులను గూర్చి తీర్పు తీర్చుటకు మీకు యోగ్యత లేదా? మనం దేవదూతలకు తీర్పు తీర్చుదుమని యెరుగరా? ఈ జీవన సంబంధమైన సంగతులను గూర్చి మరి ముఖ్యముగా తీర్పు తీర్చవచ్చును గదా?"

1 కొరింథీ. 9:25. "మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయముల యందు మితముగా ఉండును. వారు క్షయమగు కిరీటమును పొందుటకును, మనమైతే అక్షయమగు కిరీటమును పొందుటకును మితముగా ఉన్నాము."

1 కొరింథీ. 11:32. "మనము తీర్పు పొందినయెడల లోకముతో పాటు మనకు శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువు చేత శిక్షింపబడుచున్నాము."

1 కొరింథీ. 15: 42-44. "మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి, బలమైనదిగా లేపబడును; ప్రకృతిసంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతిసంబంధ మైన శరీరమున్నది గనుక ఆత్మసంబంధమైన శరీరము కూడ ఉన్నది." 2 కొరింథీ. 5:1-10 చూడండి.

2 కొరింథీ. 4:18. "క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంత కంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు." **దేవా దయచేసి మా విశ్వాసమునకు సహాయం చేయుము.**

## చర్చ కోసం ప్రశ్నలు

1. సమస్యకు గ్రంథకర్త ఏం చెప్తున్నాడో మనం దృఢపరచుకోవడానికి ముందు, పత్రికలలో మనం కనుగొనే సమాచారం నుండి మనమొక ఊహను ఏర్పరచు కోవటం ఎందుకు ప్రాముఖ్యమైనది?
2. పౌలు తన కాలము/నిత్యత్వము అనే ప్రపంచ దృక్పథాన్ని ఎలా చేరాడు?
3. "ప్రకృతి సంబంధులైన మనుష్యులు" అని పౌలు ఉపయోగించిన పదజాలాన్ని నిర్వచించండి.
4. పౌలు తిన్నగా కొరింథుకు రావడానికి బదులు ఈ పత్రికలను ఎందుకు వ్రాసాడు?
5. విభజన సమస్యను పరిష్కరించడానికి పనిచేస్తున్న సమయంలో, పౌలు ఎదుర్కొన్న ఉద్రేక సమస్యను నిర్వచించండి..
6. పౌలు తన కాలము/నిత్యత్వము అనే ప్రపంచ దృక్పథాన్ని కొరింథీయులకు ఎప్పుడు బోధించాడని మీరు భావిస్తారు?
7. కొరింథీ పత్రికలను చదివేవారు ఈ పాఠంలో ముందుగా ఉంచబడిన చార్ట్‌ను అర్థం చేసుకోవడం ఎందుకని ప్రాముఖ్యమైనది?
8. ఈ చార్ట్‌లోని లేఖనాలయందు విశ్వాసం గల క్రైస్తవుని కోసం ఉన్న ప్రస్తుత ఆశీర్వాదాలను కొన్నిటిని పేర్కొనండి.
9. పరిశుద్ధాత్ముని అంత్యకాలపు సమాచారాన్ని పౌలు తెలియజేయడం అనేది కొరింథులో నున్న పరిస్థితికి ఎలా సహాయపడియుండవచ్చును?
10. పైన చెప్పబడిన చార్ట్‌లోని లేఖనాలయందు విశ్వాసముంచుట వలన సంతృప్తిపరచ బడగలుగు మనుష్యులందరి యొక్క రెండు స్వాభావిక అవసరతలను పేర్కొనండి.
11. మనమెక్కడ నిలుచున్నాము అనే దాని యొక్క "కొనసాగే" పరీక్షను మనమెందుకు నిర్వర్తిం చాలి?
12. కాలము యొక్క రూపము (spectrum of time) లో మనం ఎక్కడ నిలబడ తాము?
13. యేసు తిరిగి వచ్చే సమయాన్ని మరియు అంతము వచ్చే సమయాన్ని గూర్చి యోచించడం ఎందుకని వ్యర్థమైనది?
14. ఆయన తిరిగి వచ్చునప్పుడు మనం "క్రీస్తునందు" ఉండాల్సిన అవసరం ఉంది, ఇది ఎందుకు చెప్పబడగలదు?
15. నీవెక్కడ నిలుచున్నావో అక్కడ నీకు మరింత సౌఖ్యాన్నిచ్చే లేఖనం ఈ పాఠంలో పేర్కొనబడింది. దయచేసి ఆ లేఖనంపై వ్యాఖ్యానించండి.